aruhi
aruhi group
BBTV
BBTV TELUGU
BBTVNETWORK

తెలుగు దినపత్రిక
నమస్తే
# మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
ఆదివారం
1-02-2026
సంపుటి : 01 సంచిక : 7 పేజీలు : 08 వెల : ₹ 5/-
RNI NO : TGTEL/26/A0738
Published From HYDERABAD,VIJAYAWADA తెలంగాణ , ఆంధ్రప్రదేశ్. www.mahaaprabha.com MAHAAPRABHA.DAILY

BESQATI
besqati.com
Contact : info@besqati.com



# గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు

## స్థానికంగా గెలిచే వారికే పార్టీ అండ



- రెబల్స్ బెడద లేకుండా చూసుకోండి
- ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి
- అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు.
- భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి
- కాంగ్రెస్ నేతలకు సూచించిన సీఎం రేవంత్

**హైదరాబాద్,- జనవరి 31 (మహాప్రభ)**

మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో తదుపరి కార్యాచరణపై పార్లమెంట్ నియోజకవర్గ -మిగతా 3 లో

# ముగిసిన జనజాతర


## గద్దెలు వీడిన అమ్మవార్లు

- చిలకలగుట్ట చేరిన సమ్మక్క
- జయజయధ్వానాలతో వీడ్కోలు
- ఇళ్లకు పయనమైన భక్త జనం

**మేడారం,- జనవరి 31 (మహాప్రభ)**

మేడారం గద్దెపై కొలువై.. మూడు రోజులుగా పూజలందుకున్న సమ్మక్క తల్లిని భక్తుల జయజయధ్వానాల నడుమ పూజారులు వన ప్రవేశం చేయించారు. శనివారం సాయంత్రం నిర్వహించిన ఈ వేడుక ఆద్యంతం ఉద్వేగభరితంగా సాగింది. అమ్మవారిని సాగనంపే క్రతువులో గిరిజన సంప్రదాయ సంగీత వాయిద్యాల చప్పుళ్లు.. కొమ్ముబూర శబ్దాలకు భక్తులు నృత్యాలు చేస్తుండగా.. శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. మిగతా గద్దెలపై కొలువై పూజలందుకున్న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులను సైతం ఆయా గొట్ల పూజారులు తమ ప్రాంతంలోని -మిగతా 3 లో





## నేడు పార్లమెంట్ ముందుకు

# కేంద్ర బడ్జెట్

- ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసంగం
- ప్రవేశ పెట్టనున్న నిర్మలాసీతారామన్
- ఆదాయపు పన్ను మినహాయింపులపైనే అందరి చూపు

**న్యూఢిల్లీ, -జనవరి 31 (మహాప్రభ)**


కేంద్రమంత్రి నిర్మలా సీతరామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది. అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం -మిగతా 3 లో

## మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా..

# సునేత్ర పవార్ ప్రమాణ స్వీకారం

### అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

- శాసనసభ పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నిక
- కార్యక్రమానికి దూరంగా శరద్ పవార్, సుప్రియా సూలె




**ముంబై,- జనవరి 31 (మహాప్రభ)**

నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత, రాజ్యసభ ఎంపీ, దివంగత అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా శనివారంనాడు ప్రమాణస్వీకారం చేశారు. ముంబైలోని లోక్‌భవన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, మరో ఉప -మిగతా 3 లో

# ప్రపంచ దేశాల్లో బిచ్చమెత్తుకున్నాం

- అప్పులిచ్చి ఆదుకోవాలని వేడుకున్నాం.
- పాకిస్తాన్ విదేశీ రుణాల మీద ఆధారపడటం సిగ్గు చేటు
- వాళ్లు చెప్పిన అనేక పనులు చేసేందుకు ఒప్పుకోకతప్పలేదు
- పాక్ ఆర్థిక స్థితిపై ప్రధాని



**న్యూఢిల్లీ, -జనవరి 31 (మహాప్రభ)**

బిచ్చగాళ్లు బిచ్చం కోసం ఇంటింటికీ తిరిగినట్లు తాము కూడా అప్పు కోసం ప్రపంచ దేశాలు తిరిగామని చెప్పుకొచ్చాడు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్. పాక్ ఆర్థిక పరిస్థితి ఎంత దిక్కుమాలిన స్థితిలో ఉందో నేరుగా ఇలా ఆ దేశ ప్రధానే చెప్పడం విశేషం. తాను, దేశ ఆర్మీ చీఫ్ అసిం మునీర్ కలిసి అప్పు కోసం ప్రపంచ దేశాలు తిరిగినట్లు చెప్పుకొచ్చాడు. పాకిస్తాన్‌లో జరిగిన ఒక సమావేశంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఈ విషయం వెల్లడించాడు.దాయాది దేశం పాకిస్తాన్ దివాళా అంచున ఉంది. అందుకే తమకు ప్రపంచ దేశాలు అప్పులిచ్చి ఆదుకోవాలంటూ అనేక దేశాలు తిరిగినట్లు షెహబాజ్ షరీఫ్ వెల్లడించాడు. తనతోపాటు పాక్ ఆర్మీ చీఫ్, ఫీల్డ్ మార్షల్ అసిం మునీర్ కలిసి వివిధ దేశాలు తిరిగినట్లు చెప్పుకొచ్చాడు. -మిగతా 3 లో

## రాష్ట్రాన్ని ఐదేళ్లు పట్టి పీడించిన జగన్

- పాస్ పుస్తకాలపై, రాళ్లపై జగన్ ఫోటోలు
- అందుకోసం 700 కోట్లు తగలేశారు
- ల్యాండ్ టైటిలింగ్ యక్ట్‌తో నల్లచట్టం
- కుప్పం పర్యటనలో మండిపడ్డ సీఎం చంద్రబాబు

3 లో



## బడ్జెట్‌లో తెలంగాణకు

# న్యాయం జరగాలి

- గతంలో లాగా కాకుండా కేటాయింపులు పెరగాలి
- అన్యాయం జరిగితే బీజేపీ ఎంపీలదే బాధ్యత
- మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్



3 లో

## బంగాళాఖాతంపై భారత్ నోటమ్ జారీ..


- ఫిబ్రవరి 5-6 తేదీల్లో బంగాళాఖాతంపై 3,190 కిలోమీటర్ల పరిధిలో విమానాలను అనుమతించబోమని ఎయిర్‌లైన్లకు నోటీసులు
- క్షిపణి పరీక్షల కోసం భారత్ ఈ నోటీసులు జారీ




## టీఎంసీ ప్రభుత్వం దేశంలోనే

# అత్యంత అవినీతిమయం..

- బెంగాల్‌లోని ప్రతి వర్గం ఒకరితో ఒకరు గొడవ పడేలా చేసి, ఐకమత్యాన్ని దెబ్బతీయడంలో మమత సిద్ధహస్తురాలు
- సరిహద్దులో కంచె ఏర్పాటు చేసేందుకు స్థలం కావాలని మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని కోరాం
- కానీ, ఇంతవరకు భూమి కేటాయించలేదు.
- మమత ప్రభుత్వంపై అమిత్ షా ఫైర్



**న్యూఢిల్లీ, -జనవరి 31 (మహాప్రభ)**

పశ్చిమ బెంగాల్‌లోని, మమతా బెనర్జీ ఆధ్వర్యంలో నడుస్తున్న టీఎంసీ ప్రభుత్వంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిప్పులు చెరిగారు. దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం మమతా బెనర్జీదే అని వ్యాఖ్యానించారు. ప.బెంగాల్, సిలిగురిలో శనివారం జరిగిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ఆధ్వర్యంలోని టీఎంసీ పాలనను తీవ్రంగా తప్పుబట్టారు.భారత సరిహద్దు (పశ్చిమ బెంగాల్) ప్రాంతంలో కంచె ఏర్పాటు చేసేందుకు బీఎస్ఎఫ్‌కు భూమి అవసరం. సరిహద్దులో కంచె ఏర్పాటు చేసేందుకు స్థలం కావాలని మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని కోరాం. ఈ అంశంపై ఇప్పటికే మమతకు ఏడుసార్లు లేఖలు రాశాం. చివరకు నేనే నేరుగా మమత కార్యాలయానికి వెళ్లి మరీ భూమి గురించి అడిగా. కానీ, ఇంతవరకు భూమి కేటాయించలేదు. బెంగాల్‌లోని ప్రతి వర్గం ఒకరితో ఒకరు గొడవ పడేలా చేసి, ఐకమత్యాన్ని దెబ్బతీయడంలో మమత సిద్ధహస్తురాలు. దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం మమతా బెనర్జీది. -మిగతా 3 లో

# సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు

## నందినగర్ ఇంటికి నోటీసులు ఎలా అతికిస్తారు

- అయిన మీకు విచారించే అధికారం లేదు
- ఎర్రవెల్లిలో అందుబాటులో ఉంటానని చెప్పాను
- నేరుగా నోటీసులు ఇవ్వకుండా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డారు
- ఏసీపీకి తనను విచారించే అధికారమే లేదు
- జూబ్లీహిల్స్ ఏసీపీకి మాజీ సీఎం కేసీఆర్ లేఖ
- నేటి విచారణకు అందుబాటులో ఉంటానని వెల్లడి



**హైదరాబాద్,-జనవరి 31 (మహాప్రభ)**

జూబ్లీహిల్స్ ఏసీపీకి తనను విచారించే అధికార పరిధి లేదని మాజీ సిఎం కేసీఆర్ పేర్కొన్నారు. నోటీసుల జారీలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పోలీసులు ఉల్లంఘించారని ఆరోపించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఆరు పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. క్రైమ్ నంబర్ 243/2024 విచారణకు సంబంధించి తన వివరణను -మిగతా 3 లో

# బలూచిస్తాన్‌లో బీఎల్‌ఏ కాల్పులు..

**-10 మంది పాక్ పోలీసులు, 37 మంది బీఎల్‌ఏ ఉద్యమకారులు మృతి**



**న్యూఢిల్లీ,- జనవరి 31 (మహాప్రభ)**
పాకిస్తాన్ ఆధీనంలో ఉన్న ప్రత్యేక ప్రాంతం బలూచిస్తాన్‌లో ఆ ప్రాంతానికి చెందిన తిరుగుబాటు సంస్థ బీఎల్‌ఏ (బలూచ్ లిబరేషన్ ఆర్మీ) పాక్ భద్రతా సిబ్బందిపై దాడులకు దిగింది. దీంతో పాక్ పోలీసులు కూడా ఎదురుదాడులకు దిగారు. ఈ కాల్పుల్లో 10 మంది పాక్ పోలీసులు మరణించగా, 37 మంది వరకు బీఎల్‌ఏ ఉద్యమకారులు మరణించినట్లు తెలుస్తోంది. బలూచిస్తాన్ ప్రాంతంలోని ఐదు జిల్లాలకు చెందిన 12 ప్రదేశాల్లో, ఏకకాలంలో 'ఆపరేషన్ హీరోఫ్' పేరుతో బీఎల్‌ఏ దాడులకు దిగింది. పాకిస్తాన్ ఆర్మీ, భద్రతా సిబ్బందిపై గన్స్, ఇతర ఆయుధాలతో దాడి చేయడంతోపాటు ఆత్మాహుతి దాడులకు దిగింది. క్వెట్టా, మాస్తుంగ్, నుష్కి, పస్ని, గ్వాదర్ జిల్లాల్లో బీఎల్‌ఏ దాడులు చేసింది. దీంతో పాక్ సిబ్బంది కూడా ఎదురు కాల్పులకు దిగి, బీఎల్‌ఏ దాడుల్ని తిప్పికొట్టారు. దీంతో ఇరువైపులా పలువురు హతమయ్యారు. 10 మంది పాక్ సిబ్బంది, 37 మంది బీఎల్‌ఏ తిరుగుబాటుదారులు మరణించారు. ఈ దాడులు చేసింది తామేనని బీఎల్‌ఏ ప్రకటించుకుంది. మిలిటరీ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని బీఎల్‌ఏ ఈ దాడులకు పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే, ఈ ఘటనల్లో సాధారణ ప్రజలు ఎవరూ ప్రాణాలు కోల్పోలేదని పాక్ సిబ్బంది తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో అన్ని ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ దాడులపై పాక్ అధికారులు స్పందిస్తూ.. బీఎల్‌ఏ సమన్వయంతో దాడులు చేసినప్పటికీ.. సరైన స్థాయిలో అమలు చేయలేకపోయారు. భద్రతా సిబ్బంది వేగంగా స్పందించడం వల్ల నష్ట తీవ్రత తక్కువగా ఉందని పాక్ అధికారులు తెలిపారు. పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్‌లో కొన్నేళ్లుగా తిరుగుబాటు ఉద్యమం నడుస్తోంది. పాకిస్తాన్ నుంచి వేరుపడాలని కోరుతూ బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ కొన్నేళ్లుగా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ దళాలకు, బీఎల్‌ఏకు మధ్య నిరంతరం ఘర్షణ కొనసాగుతూనే ఉంది.

# నేటి బడ్జెట్ నిర్మలమ్మకు ప్రత్యేకం

**ఒకే ప్రధాని దగ్గర ఆర్థిక మంత్రిగా రికార్డు**



**న్యూఢిల్లీ,- జనవరి 31 (మహాప్రభ)**
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న ఆదివారం కేంద్ర బడ్జెట్ 2026-27ను ప్రవేశపెట్టనున్నారు. ఈ ఏడాదితో ఆమె వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్ ప్రవేశ పెట్టడం ద్వారా మహిళా ఆర్థికమంత్రిగా రికార్డు సాధించనున్నారు. ఇది భారతదేశ పార్లమెంటరీ, ఆర్థిక చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయి. గతంలో మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ అత్యధిక బడ్జెట్లను(10) ప్రవేశపెట్టిన రికార్డును కలిగి ఉన్నారు. అయితే ఆయన వరుసగా కాకుండా.. వేరు వేరు ప్రధానుల హయాంలో ప్రవేశపెట్టారు. అయితే నిర్మలమ్మ బడ్జెట్‌లో మెరుపులు ఉంటాయా...కొరడా దెబ్బలు తప్పవా అన్న దాని కోసం దేశం ఎదురు చూస్తోంది. ప్రపంచ ఆర్థిక మందగమనం నేపథ్యంలో బడ్జెట్‌పై ఊహాగానాలు చెలరేగుతున్నాయి. 1959-64లో ఆర్థిక మంత్రిగా మొరార్జీ దేశాయ్ మొత్తం 6 బడ్జెట్ లను, 1967-69 మధ్య 4 బడ్జెట్ లను సమర్పించారు. మాజీ ఆర్థిక మంత్రులు పి.చిదంబరం తొమ్మిది, ప్రణబ్ ముఖర్జీ ఎనిమిది బడ్జెట్ లను సమర్పించారు. వీరిద్దరూ వేరు వేరు ప్రధానుల హయాంలలో ఈ బడ్జెట్ లను ప్రవేశ పెట్టారు. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో వరుసగా 9బడ్జెట్ లను ప్రవేశపెట్టి.. ఒకే ప్రధాని హయాంలో అత్యధిక బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రిగా సీతారామన్ చరిత్ర సృష్టించనున్నారు. 2020 ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రెజెంటేషన్ 2 గంటల 42 నిమిషాల పాటు చేసి అత్యంత పొడవైన బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డును నెలకొల్పారు. ఆ సమయంలో ఇంకా రెండు పేజీలు మిగిలి ఉండగానే తన ప్రసంగాన్ని ముగించారు. 1977లో హిరుభాయ్ ముల్జీభాయ్ పటేల్ చేసిన తాత్కాలిక బడ్జెట్ ప్రసంగం ఇప్పటివరకు అతి చిన్నదిగా ఉంది. ఇందులో 800 పదాలు మాత్రమే ఉంటాయి.

# ఫెడరల్ రిజర్వ్ కొత్త గవర్నర్‌గా కెవిన్ వార్ష్..

**ట్రంప్ ప్రకటనతో అనూహ్య మార్పులు**
**బంగారం, వెండి ధరలపై తీవ్ర ప్రభావం**



**వాషింగ్టన్, - జనవరి 31 (మహాప్రభ)**
తాజాగా బంగారం మరియు వెండి ధరలు అనూహ్యంగా పడిపోవడానికి కారణం కెవిన్ వార్ష్ అని ఆర్థిక విశ్లేషకులు గుర్తించారు. ట్రంప్ ఆయనను ఫెడరల్ రిజర్వ్ తదుపరి చైర్మన్‌గా నామినేట్ చేయడంతో గ్లోబల్ మార్కెట్లు ఆందోళనకై గురయ్యాయి. ఫెడరల్ రిజర్వ్ మాజీ గవర్నర్లు వడ్డీ రేట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తారని మార్కెట్ ఇన్వెస్టర్లు బాగా తెలుసు. వడ్డీ రేట్లు పెరిగే అవకాశం ఉన్నందున డాలర్ బలోపేతం ఎక్కువగా జరుగుతుందని అంచనా వేశాయి. దీని వల్ల ఇన్వెస్టర్లు భయాందోళనకు లోనై బంగారం, వెండి అమ్మకాలను భారీగా పెంచారు, ఫలితంగా ధరలు కుప్పకూలిపోయాయి. గతంలో కూడా ఫెడరల్ రిజర్వ్ గవర్నర్లు నామినేట్ అయ్యినప్పుడు బంగారం మరియు వెండి ధరల్లో మార్పులు నమోదయ్యాయి. సాధారణంగా, వడ్డీ రేట్లు పెరిగే సూచనలు వస్తే సౌకర్యవంతమైన ఇన్వెస్ట్‌మెంట్స్ పట్ల భయం పెరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో, భౌతిక ధాతువులకు దారిచూపే డిమాండ్ తగ్గిపోతుంది, తద్వారా మార్కెట్ ధరల్లో తగ్గుదల జరుగుతుంది. అంచనాలు, భవిష్యత్తు ధోరణులు మార్కెట్ విశ్లేషకులు, ఈ పరిస్థితి కొంతకాలం కొనసాగవచ్చు అని అంచనా వేస్తున్నారు. డాలర్ బలోపేతం పెరగడం, వడ్డీ రేట్లపై నష్ట భయం, అలాగే అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు బంగారం, వెండి ధరలకు ప్రభావం చూపుతాయి. ఇన్వెస్టర్లు సురక్షిత ఆస్తులపై దృష్టి సారిస్తే, ధరల పునరుద్ధరణ కొంత ఆలస్యమవుతుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తదుపరి చీఫ్‌గా ఆ విభాగం మాజీ అధికారి కెవిన్ వార్ష్ (55)ను నామినేట్ చేస్తున్నట్లు ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ప్రస్తుత చీఫ్ జెరోమ్ పావెల్ పదవీకాలం మేలో ముగియనుండగా.. ఈ స్థానంలో కెవిన్ రానున్నారు. 2017లో ఫెడ్ చీఫ్‌గా పావెల్‌ను ఎంపిక చేసుకున్న ట్రంప్.. వడ్డీ రేట్లను త్వరగా తగ్గించడం లేదని ఆయనపై తీవ్ర విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. తాజా నిర్ణయంపై ట్రంప్ స్పందిస్తూ.. కెవిన్ తనకు చాలా ఏళ్లుగా తెలుసునని అన్నారు. రానున్న రోజుల్లో ఆయన ఉత్తమ ఫెడ్ చీఫ్‌లలో ఒకరు కావడంలో సందేహం లేదన్నారు. ఆయన ఎప్పటికీ నిరాశపరచదని పేర్కొంటూ ట్రూత్ సోషల్‌లో ట్రంప్ పోస్టు చేశారు. అయితే, అధ్యక్షుడి నియామకానికి సెనేట్ ఆమోదం తెలపాల్సి ఉంటుంది.ఫెడరల్ బోర్డు ఆఫ్ గవర్నర్స్‌లో కెవిన్ వార్ష్ 2006 నుంచి 2011 వరకు సభ్యుడిగా ఉన్నారు. 35 ఏళ్ల వయసులోనే ఆ బాధ్యతలు చేపట్టిన అతిపిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించారు. ప్రస్తుతం స్టాన్‌ఫర్డ్ బిజినెస్ స్కూల్‌లో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు.

# పేటియంకు రూ.225 కోట్ల లాభాలు

**బెంగళూరు - జనవరి 31 (మహాప్రభ)**
: పేటియం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో రూ.225 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.208 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో కంపెనీ రెవెన్యూ రూ.1,828 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ3లో 20 శాతం పెరిగి రూ.2,194 కోట్లకు చేరింది. జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.2,061 కోట్ల రెవెన్యూ ఆర్జించింది.




# పశ్చిమ బెంగాల్‌లో కూలిన వంతెన..

**-మమతా ప్రభుత్వంపై బీజేపీ ఫైర్**



**కోల్‌కతా- జనవరి 31 (మహాప్రభ)**
పశ్చిమ బెంగాల్‌లో ఒక బ్రిడ్జి కూలిపోయింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. ఈ సంఘటన నేపథ్యంలో సీఎం మమతా బెనర్జీ ప్రభుత్వంపై బీజేపీ మండిపడింది. ఆ రాష్ట్రంలో కూలిన వంతెనల జాబితాను బయటపెట్టింది. పశ్చిమ బెంగాల్‌లోని కూచ్ బెహార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం సీతల్‌కుచి బ్లాక్‌లోని దేబ్‌నాథ్‌పారా ప్రాంతంలో ఒక వంతెన కూలిపోయింది. పాత వంతెనపై భారీ వాహనం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. కాగా, అధికార తృణముల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వంపై బీజేపీ మండిపడింది. మమత బెనర్జీ పాలనలో పలు వంతెనలు కూలినట్లు ఆరోపించింది. మఝేర్‌హాట్ వంతెన, వివేకానంద ఫ్లైఓవర్, ఉల్టాడంగా ఫ్లైఓవర్, మంగంజ్ కెనాల్ వంతెన, కాక్‌ద్వీప్ వంతెనతో సహా పలు ప్రధాన బ్రిడ్జీలు కూలడాన్ని ప్రస్తావించింది. 'మమత పాలనలో చాలా వంతెనలు నరకానికి దారులుగా మారాయి' అని ఎక్స్ పోస్ట్‌లో బీజేపీ విమర్శించింది.

# మణిపూర్‌లో వేలాదిమందితో 'సేవ్ మణిపూర్' ర్యాలీ




**ఇంఫాల్ - జనవరి 31 (మహాప్రభ)**
ఇంఫాల్‌లో వేలాదిమంది ప్రజలు 'సేవ్ మణిపూర్' ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు రాష్ట్ర ప్రాదేశిక, పరిపాలనా సమగ్రతను ఎట్టి పరిస్థితుల్లోనూ విభజించకూడదని డిమాండ్ చేశారు. ఈ సేవ్ మణిపూర్ ర్యాలిని మైతీ పౌర సమాజ సంస్థల సమాఖ్య సంస్థ అయిన మణిపూర్ సమగ్రతపై సమన్వయ కమిటీ (సిఓసిఓఎంఐ) నిర్వహించింది. ఈ ర్యాలీలో ఆందోళనకారులు థౌ ఠిద్దం గ్రౌండ్ నుండి థాహు గ్రౌండ్ వరకు ఐదుకిలోమీటర్ల మేర నడిచారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు 'మణిపూర్ ప్రాదేశిక, పరిపాలనా సమగ్రతకు రాజీపడేది లేదు', 'మణిపూర్‌ను విభజించడానికి ఎటువంటి ప్రయత్నాలు చేయకూడదు', 'నిర్వాసితులను వారి ఇళ్లకు తిరిగి పంపాలి' అని రాసిన ప్లకార్డులను చేతబూనారు. ఈ ర్యాలీలో మెయితీలతోపాటు, మణిపురీలు కానివారు, ముస్లింలు, నాగ కమ్యూనిటీ ప్రజలు పాల్గొన్నారు. ఈ ర్యాలీ వల్ల రాజధాని ఇంఫాల్ వ్యాప్తంగా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. కాగా, 2023 మేలో కుకీ- మెయితీల మధ్య జరిగిన ఘర్షణల్లో కనీసం 260 మంది మృతి చెందారు. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. ఈ నేపథ్యంలో గతేడాది ఫిబ్రవరిలో ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించడం జరిగింది.

# పాకిస్తాన్‌లో 52 మంది ఉగ్రవాదులు హతం



**ఇస్లామాబాద్ - జనవరి 31 (మహాప్రభ)**
పాకిస్తాన్ భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్స్‌లో 52 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. గడచిన 24 గంటల్లో మూడు ప్రావిన్స్‌లలో పాకిస్తాన్ భద్రతా దళాలు ఆపరేషన్స్ నిర్వహించాయి. పంజాబ్ ప్రావిన్స్‌లో చేపట్టిన ఆపరేషన్‌లో ఆరుగురు ఉగ్రవాదులు మృతి చెందారు. గురువారం బలూచిస్తాన్‌లో జరిగిన రెండు వేర్వేరు నిఘా ఆధారిత ఆపరేషన్ల (ఐబిఓలు)లో 41 మంది మృతి చెందారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో ఒక కమాండర్‌తో సహా ఐదుగురు తెహ్రీక్ ఇ-తాలిబాన్ పాకిస్తాన్ (టిటిపి) బృందానికి చెందిన వ్యక్తులు మృతి చెందారు. లాహోర్ నుండి దాదాపు 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రావిన్స్‌లోని మియాన్‌వాలి జిల్లాలో పోలీసులు, ఇతర అధికారుల కార్యాలయాలయాలపై ఉగ్రవాదులు దాడికి సిద్ధమైనట్లు పోలీసుల ఉగ్రవాద నిరోధక విభాగం తెలిపింది. అలాగే ఛాష్మ్ డ్యామ్ ప్రాంతంలో ఉగ్రవాద నిరోధక బృందానికి, ఉగ్రవాదులకు జరిపిన ఎదురుకాల్పుల్లో మరో ఆరుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఉగ్రవాదుల్ని హతమార్చడానికి పోలీసులు, సైనిక భద్రతా దళాలు ఆపరేషన్స్ నిర్వహిస్తున్నాయి

నమస్తే మహాప్రభ
జనరల్ న్యూస్
ఆదివారం 1-02-2026
WWW.MAHAAPRABHA.COM తెలుగు దినపత్రిక


# ముగిసిన జనజాతర

మొదటి తరువాయి

గుళ్లకు తీసుకెళ్లారు. సమ్మక్కను బయటకు తీసుకొచ్చిన సందర్భంలో భక్తులంతా 'సమ్మక్క తల్లికి జై.. అందరినీ సల్లంగ చూడమ్మ'.. అని వేడుకుంటూ భక్తిపారవశ్యంతో ఓలలాడారు. ఆదివాసీ పూజారులు సమ్మక్కను గద్దె నుంచి తీసుకొని చిలకలగుట్టకు చేర్చే వరకు దారిపొడవునా భక్తులు వెంటనడిచారు. పూజారుల బృందానికి చుట్టూ మూడంచెల భద్రతతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ సహా పలువురు ఉన్నతాధికారులు వనప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. మొత్తంగా మేడారం మహా జాతర ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు . నాలుగు రోజుల్లో రెండు కోట్ల మంది పైచిలుకు భక్తులు మేడారం జాతరకు తరలి వచ్చారు. మహా జాతర వేళ భక్తులు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. తల్లుల వనప్రవేశంతో వన జాతర పూర్తయ్యింది. సాయంత్రం సమయంలో గద్దెలను పరిశుభ్రం చేసి, గిరిజన పూజారులు అమ్మవార్లకు సంప్రదాయ పూజలను నిర్వహించారు. అనంతరం రాత్రి 7 గంటల సమయంలో డోలు వాయిద్యాలు, డప్పు చప్పుళ్ల నడుమ దేవతల పనప్రవేశం




కార్యక్రమం ఆరంభమయ్యింది. ప్రతీ రెండేళ్లకోసారి జరిగే ఈ మహాఘట్టం జనవరి 28 నుంచి 31వరకు జరుగగా.. శనివారం సాయంత్రం వరకు భక్తులు మొక్కులు చెల్లించుకోవడానికి తరలివచ్చారు. జంపన్నవాగులో పుణ్య స్నానాలను ఆచరించి వన దేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు. సమ్మక్క సారలమ్మలకు చీర, ఒడిబియ్యం, సారె పోసి దేవతలను మనసారా కొలుచుకున్నారు. సమ్మక్క ప్రధాన పూజారులు కొక్కెర కృష్ణయ్య, సిద్దబోయిన మునీందర్, సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్యలు పూజల అనంతరం పనప్రవేశం చేయిస్తారు. సమ్మక్కతల్లి చిలుకల గుట్టకు వెళ్లనుండగా సారలమ్మ కన్నెపల్లికి చేరుకోనున్నారు. అదేవిధంగా ఏటూరునాగారం మండలం కొండాయికి గోవిందరాజు, మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల కు పగిడిద్ద రాజును తిరిగి చేర్చనున్నారు. ఈ తంతుతో మహాజాతర ముగిసింది. అమ్మవార్ల దర్శనం అనంతరం మళ్లీ వస్తాం తల్లీ అంటూ భక్తులు ఇండ్లకు పయనమయ్యారు. జాతరలో చివరిరోజు మేడారంలోని వనదేవతలను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మహిళా శిశు అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్ అమ్మవార్లకి మొక్కులను సమర్పించారు. అనంతరం దేవాదాయ శాఖ అధికారులు వారికి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. హైకోర్టు జడ్జిలు సృజన, రాణి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుటుంబ సమేతంగా అమ్మవార్లను దర్శించుకున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లి తిరుగు ప్రయాణంలో భక్తులు నానా అవస్థలు పడ్డారు. దర్శనం సాఫీగా జరిగినా, రిటర్న్ జర్నీ ఇబ్బందులు మాత్రం తప్పడం లేదని వాపోయారు. గంటల కొద్దీ బస్సుల కోసం వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

# నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

మొదటి తరువాయి

తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం, పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం. వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయొచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ



కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉపయోగ పడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందుబాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు. అయితే తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఒక ముఖ్యమైన నిర్ణయం అవుతుంది. విద్యా, గృహ ఖర్చులు, రోజువారీ జీవన వ్యయాలను నిర్వహించే కుటుంబాలకు ఈ మార్పులు ఆర్థికంగా ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని అందించవచ్చు. 2026లో ఆదాయపు పన్ను నియమాల మార్పు నుంచి సీనియర్ సిటిజన్లు కూడా ప్రయోజనం పొందవచ్చు. ముఖ్యంగా పెన్షన్ ఆదాయం, వాటి వడ్డీ ఆదాయాలపై సరళీకృత పన్ను విధించడం ద్వారా పన్ను దాఖలును సులభతరం చేస్తాయి. ఏది ఏమైనప్పటికీ.. ట్యాక్స్ ప్లేయర్లకు కేంద్రం శుభవార్త చెప్పనుందని ఆర్థిక నిపుణులు బలంగా చెబుతున్నారు. గత సంవత్సరం ప్రవేశ పెట్టిన పన్ను విధానం పెద్దగా ప్రయోజనకారిగా లేదన్న విమర్శలు వచ్చాయి.

# సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు

మొదటి తరువాయి

ఈ లేఖలో వివరించారు. ముఖ్యంగా నందినగర్ నివాసం గోడపై నోటీసు అతికించడంపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్ట విరుద్ధంగా నోటీసులు అతికించడం రాజ్యాంగ విరుద్ధమని కేసీఆర్ స్పష్టం చేశారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను.. వారి నివాసం వద్దే విచారించాలని చట్టం చెబుతోందని గుర్తు చేశారు. తాను ప్రస్తుతం ఎర్రవల్లి నివాసంలో ఉంటున్నానని, అక్కడే విచారణ జరపాలని పోలీసులకు స్పష్టంగా తెలిపారు. ఈ సందర్భంగా సతేందర్ కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ కేసు తీర్పును లేఖలో ఉటంకించారు. ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న చిరునామాకు, సీఆర్పీసీ సెక్షన్ 160 కింద జారీ చేసే నోటీసులకు ఎలాంటి సంబంధం లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం నివసిస్తున్న చిరునామాలోనే విచారణ జరపాలని పార్లమెంట్ చట్టం స్పష్టంగా చెబుతోందని తెలిపారు. హరీష్ రావుకు జారీ చేసిన నోటీసుల విషయంలో పోలీసులు వేర్వేరు ప్రమాణాలు పాటిస్తున్నారని కేసీఆర్ విమర్శించారు. ఈ తరహా చర్యలు కోర్టు ధిక్కరణ కిందకు వస్తాయని హెచ్చరించారు. పోలీసుల తీరు తన వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బాధ్యతాయుతమైన పౌరుడిగా, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తి సహకారం అందిస్తానని కేసీఆర్ వెల్లడించారు. ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నందినగర్ నివాసంలోనే విచారణకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అక్రమ పద్ధతిలో జారీ చేసిన నోటీసులను విస్మరించే హక్కు తనకు ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో తనకు సంబంధించిన నోటీసులన్నీ ఎర్రవల్లి చిరునామాకే పంపాలని పోలీసులకు సూచించారు. అలాగే ఏపీ హైకోర్టులోని వీడీ మూర్తి కేసు తీర్పును కూడా లేఖలో ప్రస్తావించారు. చట్టపరమైన అభ్యంతరాలున్నా తాను విచారణలో సిట్‌కు సహకరిస్తానని చెప్పారు. సిట్ పోలీసుల వైఖరి కోర్టు ధిక్కారం కిందకే వస్తుందని తెలిపారు. పోలీసుల తీరు నా వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉందని వెల్లడించారు. కేసీఆర్ లేఖలో ఏం రాశారంటే.. 'సిట్ అధికారులు వ్యవహరించిన తీరు చట్టాలకి వ్యతిరేకం. సుప్రీంకోర్టు తీర్పులను తుంగలో తొక్కిన సిట్ అధికారుల తీరు. సిట్ అధికారులకి నోటీసు ఇచ్చే అధికారమే లేదు. ఇది నా రాజ్యాంగ హక్కులను కాలరాయడమే. మొన్న రెండుసార్లు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధం, చట్టాలను అతిక్రమించి ఇచ్చారు. మీరు ఇచ్చిన మొదటి నోటీసుకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిజీగా ఉండటంవల్ల వేరే రోజు విచారణకు తేదీ ఇవ్వాలని చెప్పాను. దాంతోపాటు 65 ఏళ్ల పైబడిన వ్యక్తులను వారు నివసించే చోటనే విచారించాలని చెప్పే సెక్షన్ 160 అసఖఅ నిబంధనలను మీ దృష్టికి తెచ్చాను' అని పేర్కొన్నారు. 'తదుపరి నోటీసులన్నీ కూడా ఎర్రవల్లిలోని నా నివాసానికే పంపాలని చెప్పాను. కానీ, ఇది చెప్పిన తర్వాత కూడా గుర్తుతెలియని వ్యక్తులు మీ సంతకంతో ఉన్న లేఖను రాత్రి 9 గంటలకు నందినగర్ నివాసంలోని మా ఇంటి గోడకు అతికించినట్లు తెలుస్తోంది. ఆ లేఖ మీరే పంపినట్లయితే, మీ సూచనల మేరకే అతికించినట్లయితే, ఆ లేఖను తీవ్రంగా ఆక్షేపిస్తున్నాను. ఇది భారత రాజ్యాంగం, చట్టం, గౌరవ సుప్రీంకోర్టుల పట్ల మీకు ఏమాత్రం గౌరవం లేదు అనే విషయాన్ని సూచిస్తుంది. గతంలో సుప్రీంకోర్టు 'సతేంద్ర కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ' అనే కేసులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వాట్సాప్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా నోటీసులు పంపడం చట్టబద్ధమైన పద్ధతి కాదని, చట్టం నిర్దేశించిన రీతిలోనే నోటీసులు ఇవ్వాలని పేర్కొంది. నోటీసులను వ్యక్తిగతంగా అందజేయాలి. కానీ మీరు కావాలనే చట్టాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది' అని కేసీఆర్ తన లేఖలో సూచించారు.
'భవిష్యత్తు నోటీసులన్నీ ఎర్రవల్లికే పంపాలని చెప్పినప్పటికీ మీరు దాన్ని విస్మరించారు. కాబట్టి మీరు ఇచ్చిన రెండో నోటీసు చట్టబద్ధంగా అందలేదు, అది చెల్లదు. మీరు ఇచ్చిన నోటీసు నా రాజ్యాంగబద్ధ హక్కులను ఉల్లంఘించడమే. నేను మీ పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ, పొరుగు పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ నివసించడం లేదు. కాబట్టి మీకు నోటీసు ఇచ్చే అధికార పరిధి లేదు. ఈ నోటీసుతో నన్ను కట్టడి చేసే అధికారం లేదు. ఎలక్షన్ అఫిడవిట్‌లో, అసెంబ్లీ రికార్డులో ఉన్న అడ్రస్ ఆధారంగా ఎర్రవల్లిలో విచారించలేమని మీరు చెప్పడం సరికాదు. నోటీసు ఇచ్చే సమయానికి వ్యక్తి ఎక్కడ నివసిస్తున్నారు అన్నదే ముఖ్యం. నేను కొన్ని సంవత్సరాలుగా ఎర్రవల్లిలో నివసిస్తున్నాను అన్నది నిర్వివాద అంశం. అక్కడే నా స్టేట్‌మెంట్ రికార్డ్ చేయవలసిన బాధ్యత మీపై ఉన్నది' అని పేర్కొన్నారు.

# రాష్ట్రాన్ని ఐదేళ్లు పట్టి పీడించిన జగన్

- పాస్ పుస్తకాలపై, రాళ్లపై జగన్ ఫోటోలు
- అందుకోసం 700 కోట్లు తగలేశారు
- ల్యాండ్ టైటిలింగ్ యక్ట్‌తో నల్లచట్టం
- కుప్పం పర్యటనలో మండిపడ్డ సిఎం చంద్రబాబు



**చిత్తూరు,**
ఐదేళ్ల పాటు కొందరు రాష్ట్రాన్ని పట్టి పీడించారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్యాంపర్ చేయలేని విధంగా ఆధునిక టెక్నాలజీ వినియోగించి, పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు'అది మీ భూమి, మీ ఆస్తి.. దానిపై జగన్ ఫొటో ఎందుకు' అని మండిపడ్డారు. కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శాంతిపురం మండలం తుమ్మిసి వద్ద జరిగిన ప్రజావేదికపై ప్రసంగించారు. ప్రజల ఆస్తుల మీద ఫొటోలు వేసుకున్నారని మండిపడ్డారు. దుర్మార్గం చేసింది చాలక తన పాలనే బెటర్ అంటూ ఇప్పుడు జగన్ మాట్లాడుతున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి

-గతంలో లాగా కాకుండా కేటాయింపులు పెరగాలి
-అన్యయాం జరిగితే బిజెపి ఎంపిలదే బాధ్యత
-మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,**
కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో తెలంగాణను నిర్లక్ష్యం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఉందన్నారు. దానిని సరిదిద్ది కేటాయింపులు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణపై బడ్జెట్‌లో వివక్షత చూపిస్తే బీజేపీ ఎంపీలే బాధ్యత వహించాలని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఈ పౌర్ణమి తెలంగాణకు వెలుగులు తెస్తుందా..? , చీకటి ఇస్తుందా..? చూడాలని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రతిసారీ తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు, ఉద్యమం పట్ల ప్రధాని నరేంద్రమోదీకి వ్యతిరేకత ఉందన్నారు. రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన వంటి తెలంగాణ ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ విషయంపై కేంద్రానికి, బీజేపీకి చివరిసారిగా గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

# గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు

మొదటి తరువాయి

ఇన్‌ఛార్జ్‌లకు, నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు. భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే. రెబల్స్ విషయంలో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలి' అని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సర్వే నివేదికలను టీపీసీసీ చీఫ్ సీఎంకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ 90 శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని రేవంత్ రెడ్డి టార్గెట్ నిర్దేశించారు. రెబల్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. తెలంగాణలో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో జీహెచ్ఎంసీకి మినహాయింపునిచ్చారు. మొత్తం 2,996 వార్డులకు పోటీ జరగనుంది. ఈనెల 28 నుంచి ప్రారంభమైన నామినేషన్ల పక్రియ శుక్రవారంతో ముగిసింది. శనివారం నాడు నామినేషన్ల పరిశీలన జరుగనుంది. ఫిబ్రవరి మూడున నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. ఆ రోజు ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఫిబ్రవరి 1న హైదరాబాద్‌కు రానున్నారు. ఆయన వచ్చాక పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహించి మున్సిపల్ ఎన్నికలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించనున్నట్లు సమాచారం. ఆపై ఫిబ్రవరి 3 నుంచి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్న సీఎం.. పలు జిల్లాల్లో నిర్వహించే ప్రచార సభల్లో పాల్గొననున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

# మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా.. సునేత్ర పవార్ ప్రమాణ స్వీకారం

మొదటి తరువాయి

ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, మహాయుతి మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఎన్‌సీపీ నేతలు శరద్ పవార్, ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. సునేత్ర పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో రాష్ట్రంలో ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె గుర్తింపు పొందారు. అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం పగ్గాలను సునేత్ర చేపట్టారు. విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్ ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎంపీ అయిన ఆమె శనివారం ఉదయం ముంబైలోని విధాన్ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎన్సీపీ ఎమ్మెల్యేలతో సునేత్రా పవార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమెను ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజ్యాంగం ప్రకారం శాసన సభ లేదా శాసన మండలికి ఎన్నిక కాని వ్యక్తి కూడా మంత్రి పదవి చేపట్టవచ్చు. అయితే ఆ వ్యక్తి ఆరు నెలల్లోగా శాసనసభ సభలేదా శాసనమండలి సభ్యుడిగా ఎన్నికవ్వాలి. దీనికి ముందు, శనివారం ఉదయం ఎన్‌సీపీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర పవార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లెజిస్లేటివ్ బిల్డింగ్‌లో జరిగిన సమావేశంలో సునేత్ర పేరును ఎమ్మెల్యే దిలీప్ వాల్సే పాటిల్ ప్రతిపాదించగా, ఎన్‌సీపీ మంత్రి ఛగన్ భుజ్‌బల్ బలపచారు. అనంతరం ఏకగ్రీవంగా పార్టీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర ఎన్నికయ్యారు. సునేత్ర పవార్ డిప్యూటీ సీఎం పదవితో చేపట్టంతో అజిత్ పవార్ చేపట్టిన శాఖలను కూడా ఆమెకు అప్పగించనున్నారని తెలుస్తోంది. అయితే అజిత్ పవార్ చేతిలోని ఆర్థిక శాఖను మాత్రం ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తన వద్దే ఉంచుకోనున్నారని, దీనికి బదులుగా మరో శాఖను ఆమెకు అప్పగిస్తారని తెలుస్తోంది.

# ప్రపంచ దేశాల్లో బిచ్చమెత్తుకున్నాం

మొదటి తరువాయి

అనేక దేశాలకు వెళ్లి తమకు ఆర్థిక సాయం చేయాల్సిందిగా సిగ్గు లేకుండా అడుక్కున్నామని, ఈ సమయంలో తామెంతో సిగ్గుపడ్డట్లు, అవమానాన్ని ఎదుర్కొన్నట్లు షరీఫ్ చెప్పాడు. "పాకిస్తాన్ విదేశీ రుణాల మీద ఆధారపడటం సిగ్గు చేటు. దీనివల్ల దేశం ఆర్థికంగా బలహీనంగా మారుతుంది. ఆత్మగౌరవం దెబ్బతింటుంది. మన అధికారులు.. ముఖ్యంగా ఆర్మీ చీఫ్ అసిం మునీర్ ఇబ్బంది ఎదుర్కొన్నాడు. నేను, అసిం కలిసి ప్రపంచ దేశాలు తిరిగి డబ్బు కోసం అడుక్కున్నాం. ఈ సమయంలో ఎంతో అవమానంగా ఫీలయ్యాం. తలవంచుకుని రుణాలు తీసుకున్నాం. ఈ సమయంలో వాళ్లు చెప్పిన అనేక పనులు చేసేందుకు ఒప్పుకోకతప్పలేదు. విదేశీ రుణాలు ఎక్కువగా తీసుకోవడం వల్లే ఐఎంఎఫ్ రుణాలివ్వడం లేదు. మన మిత్రదేశాలైన చైనా, సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ దేశాలు ఎంతో సాయం చేశాయి. పాక్ ఆర్థిక సంక్షోభంలో అండగా నిలబడ్డాయి" అని షెహబాజ్ షరీఫ్ చెప్పుకొచ్చాడు. పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయ స్థితిలో ఉందని చెప్పేందుకు ఆ దేశ ప్రధాని మాటలే సాక్ష్యం. విదేశీ రుణాలు ఇస్తే తప్ప ఆ దేశం ప్రస్తుతం నిలదొక్కుకునే పరిస్థితి లేదు.


## టీఎంసీ ప్రభుత్వం దేశంలోనే అత్యంత అవినీతిమయం..

మొదటి తరువాయి

ఇంత అవినీతికి పాల్పడే ప్రభుత్వం మరొకటి లేదు. ఆనందపూర్ వేర్ హౌజ్‌లోని మోమో ఫ్యాక్టరీలో జరిగిన అగ్నిప్రమాదంలో మరణించిన వారికి నా నివాళులు. ఇది ప్రమాదవశాత్తు జరిగింది కాదు. మమతా బెనర్జీ అవినీతి వల్ల జరిగిన ఘటన. ఈ ఫ్యాక్టరీలో ఎవరి డబ్బు ఉంది..? ఫ్యాక్టరీ ఓనర్ విదేశాలకు ఎలా వెళ్లారు..? ఆయనను ఎందుకు అరెస్టు చేయలేదు..? ప్రమాదం జరిగిన 32 గంటల తర్వాతగానీ మంత్రి అక్కడకు చేరుకోలేదు. ఈ ప్రమాదంపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మమత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. కాగా.. ఈ ఘటనలో 21 మంది కూలీలు మరణించారు.

# బంగాళాఖాతంపై భారత్ నోటమ్ జారీ..

-ఫిబ్రవరి 5-6 తేదీల్లో బంగాళాఖాతంపై 3,190 కిలోమీటర్ల పరిధిలో విమానాలను అనుమతించబోమని ఎయిర్‌లైన్లకు నోటీసులు
-క్షిపణి పరీక్షల కోసం భారత్ ఈ నోటీసులు జారీ



**న్యూఢిల్లీ,**
బంగాళాఖాతం పై భారత్ నోటమ్ జారీ చేసింది. ఫిబ్రవరి 5-6 తేదీల్లో బంగాళాఖాతంపై 3,190 కిలోమీటర్ల పరిధిలో విమానాలను అనుమతించబోమని ఎయిర్‌లైన్లకు నోటీసులు ఇచ్చింది. గతంలో 2,530 కిలోమీటర్లు ఉన్న నోటమ్ పరిమితిని ఇప్పుడు సుమారు 3,190 కిలోమీటర్లకు పెంచినట్లు తెలుస్తోంది. క్షిపణి పరీక్షల కోసం భారత్ ఈ నోటీసులు జారీచేసినట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. సముద్ర ఆధారిత క్షిపణి పరీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో ఫిబ్రవరి 5, 6 తేదీల్లో బంగాళాఖాతం గగనతలంలో ఎలాంటి పౌర విమానాలు ఎగరడానికి అనుమతి ఉండదని ఆ కథనాలు తెలిపాయి. కాగా క్షిపణుల ప్రయోగంపై భారత ప్రభుత్వం ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కాగా ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత్ పెద్ద మొత్తంలో ఆయుధాలను సమకూర్చుకుంటున్నది. స్వదేశీ ఆయుధాల తయారీని వేగవంతం చేసింది. ఇందులో భాగంగా పలు క్షిపణి పరీక్షలను చురుకుగా నిర్వహిస్తున్నది.

## సంపాదకీయం

# బడ్జెట అంటేనే..పన్నులు, రాయితీలు..కోతలు..



బడ్జెట్ అంటేనే..పన్నులు, రాయితీలు..కోతలు..కేటాయింపులు అన్న సంగతి తెలిసిందే. అయితే ఎన్ని బడ్జెట్లు వచ్చినా సగటు భారతీయుడి బతుకుమారడం లేదు. ఉద్యం రాక కొందరు, చేసిన అప్పులు తీర్చ లేక కొందరు..పంటలకు గిట్టుబాటు లేక కొందరు రైతులు..పంటల కోసం చేసిన అప్పులు తీర్చలేక మరికొందరు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశంలో మౌళికంగా మార్పులు తీసుకుని వచ్చేలా బడ్జెట ప్రభావం చేయలేకపోతోంది. అనేక విధాలుగా చేసే అవకావం ఉన్నా ప్రభుత్వాలు అచేతనంగా ఉంటున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోని బడ్జెట్లు ఎన్ని ప్రవేశ పెట్టినా భారత్ ఆర్థిక ప్రగతి గొర్రతోక బెత్తెడే అన్న చందంగా ఉండిపోతోంది. యన ఆరథిక వ్యవస్థలను అర్థం చేసుకోలేక పోతున్నారు. వచ్చే సంపదను వృధా చేస్తున్నారు. ప్రధానంగా రాజకీయంగా వారి దుబారా ఖర్చులకు ఎక్కువ మొత్తం వృదా అవుతోంది. రాజకీయ నేతల జీతాలు, పెన్షన్ల, విమాన ప్రయాణాలు, అద్దెలు, అలవెన్సులు ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాండంత జాబితా తయారవుతుంది. వీటిలో కోతపెట్టే పని ఏ బడ్జెట్ చేయలేక పోయింది. మోడీ గత 12 ఏళ్లుగా కూడా ఈ పనిచేయలేదు. ఇకముందు చేస్తారన్న గ్యారెంటీ లేదు. రాజకీయ నాయకుల విలాసాలకు ప్రజల డబ్బు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ప్రజలేమో అధికర ధరలు, పన్నులు, అప్పులతో తిప్పలు పడుతున్నారు. ఇక బడ్జెట్ విషయానికి వస్తే...గతంలో.. సంప్రదాయకంగా ఫిబ్రవరి చివరి రోజున సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను ప్రవేశపెట్టేవారు. ఇంగ్లాండ్, భారత్ లలో ఒకేసారి ప్రకటనలు చేయగలిగే వలసరాజ్యాల యుగం నాటి సంప్రదాయంగా ఈ సమయం ఉంది. అయితే భారతదేశం లండన్ సమయం కంటే 4 గంటల 30 నిమిషాలు ముందుంది. కాబట్టి ఇండియాలో సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను సమర్పించడం వల్ల యూకేలో మరుసటి రోజు ఉదయం పూట జరుగుతుంది. అయితే 1999లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా ఉదయం 11 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి.. తొలిసారి సమయాన్ని మార్చారు. అప్పటి నుంచి బడ్జెట్‌లను ఉదయం 11 గంటలకు ప్రవేశపెడుతున్నారు. ఒకప్పుడు బడ్జెట్‌ను ఫిబ్రవరి నెల చివరి రోజున ప్రవేశపెట్టేవారు. ఇది బ్రిటీష్ కాలం నుంచి వస్తున్న ఆచారం. అయితే 2017లో మోదీ ప్రభుత్వం ఈ పాత సంప్రదాయాన్ని మార్చేసింది. నాటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. మన దేశంలో కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న మొదలవుతుంది. ఫిబ్రవరి చివరలోబడ్జెట్ ప్రవేశపెడితే, దానిపై చర్చలు ముగిసిన.. నిధులు విడుదలయ్యే సరికి మే లేదా జూన్ నెల వచ్చేది. దీనివల్ల కొత్త పథకాలు ప్రారంభం కావడానికి ఆలస్యమయ్యేది. అందువల్ల ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెడితే.. ఏప్రిల్ 1 నాటికి అన్ని పక్రియలు పూర్తవుతాయి. 2017 నుంచి ఈ కారణంతోనే ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశ పెడుతున్నారు. ఇకపోతే దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆదివారం నాడు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఫిబ్రవరి 1 ఆదివారం అయినా సంప్రదాయం మేరకు బడ్జెట్ ప్రతిపాదనలకు పార్లమెంట్ సిద్దంగా ఉంది. వరుసగా 9వసారి ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ను ప్రవేశపెడతారు. ఆదాయపు పన్ను స్లాబ్‌లలో ఏవైనా మార్పులు ఉంటాయా? అని మధ్యతరగతి ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని పెంచుతారని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రకటనలు మీ భవిష్యత్తు పొదుపు, పన్ను బాధ్యతలపై నేరుగా ప్రభావం చూపుతాయి. గ్యాస్ సిలిండర్ ధరల సవరణ ప్రతి నెల ఒకటో తేదీన ఆయిల్ కంపెనీలు ఎల్‌పీజీ ధరలను సమీక్షిస్తాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరల్లో వస్తున్న మార్పుల వల్ల ఫిబ్రవరి 1 ఉదయం 6 గంటలకే కొత్త ధరలు వెల్లడికానున్నాయి. కమర్షియల్ సిలిండర్లతో పాటు డొమెస్టిక్ గ్యాస్ ధరలు తగ్గుతాయా లేదా పెరుగుతాయా అనేది నేడు తేలిపోతుంది.బ్యాంకింగ్, సేవింగ్స్ ఖాతాల్లో మార్పులు ఫిబ్రవరి 1 నుంచి ఐసీఐసీఐ , హెచ్‌డిఎఫ్‌సి వంటి ప్రధాన బ్యాంకులు తమ సేవా రుసుములను మార్చుతున్నాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్లు, రెంట్ పేమెంట్స్‌పై అదనపు ఛార్జీలు , మినిమమ్ బ్యాలెన్స్ మెయింటెనెన్స్ నియమాలు మారబోతున్నాయి. కొన్ని బ్యాంకులు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను కూడా సవరించే అవకాశం ఉంది. ఇవన్నీ ఇలావుంటే దేశ ద్రవ్యలోటు 2025 డిసెంబరు చివరకు రూ.8.55 లక్షల కోట్లుగా నమోదైంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు, జీడీపీలో 4.4శాతం లేదా రూ.15.69 లక్షల కోట్లుగా ఉండొచ్చని కేంద్రం అంచనా వేసింది. ఈ అంచనాల్లో తాజా గణాంకాలు 54.5 శాతానికి సమానం. 2024-25 ఇదే సమయంలో ద్రవ్యలోటు బడ్జెట్ లక్ష్యంలో 56.7 శాతంగా ఉంది. ప్రభుత్వ ఆదాయ, వ్యయాల వ్యత్యాసాన్ని ద్రవ్యలోటుగా పరిగణిస్తారు. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ గణాంకాల ప్రకారం.. డిసెంబరు చివరకు ప్రభుత్వానికి రూ.25.25 లక్షల కోట్ల ఆదాయం వచ్చింది.

# అమెరికాలో తాత్కాలిక షట్‌డౌన్

### 2026 బడ్జెట్‌కు లభించని కాంగ్రెస్ ఆమోదం



**వాషింగ్టన్ - జనవరి 31 (మహాప్రభ)**
అమెరికాలో మళ్లీ ఆర్థిక సంక్షోభం తలెత్తింది. 2026 బడ్జెట్‌ను ఆమోదించడానికి అర్ధరాత్రి గడువును కాంగ్రెస్ కోల్పోవడంతో శనివారం అమెరికా ప్రభుత్వం పాక్షికంగా షట్‌డౌన్‌లోకి వెళ్లింది. ఈ కారణంగా ప్రభుత్వ నిధులలో తాత్కాలిక అవరోధం తలెత్తిందని వార్తా సంస్థ ఏఎఫ్‌పీ తెలిపింది. ఈ షట్‌డౌన్ తాత్కాలికమేనని శాసనకర్తలు సూచించగా వచ్చే వారం మొదట్లో సెనేట్ మద్దతుతో నిధుల విడుదలపై ఓ బిల్లును కాంగ్రెస్ ఆమోదించే అవకాశం ఉంది.గతవారం ఫెడరల్ ఇమిగ్రేషన్ ఏజెంట్ల చేతుల్లో మిన్నీపోలిస్‌లో ఇద్దరు నిరసనకారులు మృతి చెందడంపై డెమోక్రటిక్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో నిధుల బిల్లుపై చర్చలు విఫలం కావడంతో వాటి విడుదలలో అవరోధం ఏర్పడింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోం ల్యాండ్ సెక్యూరిటీ కోసం కొత్త నిధుల కేటాయింపుపై చర్చలకు ఈ ఘటనతో ప్రతిష్టంభన ఏర్పడింది. ఫెడరల్ ఏజెంట్ల ప్రవర్తనపై కొత్త ఆంక్షలను చేర్చడానికి డీహెచ్‌ఎస్ నిధుల బిల్లును సమీక్షించాలని డెమోక్రాట్లు డిమాండ్ చేస్తున్నారు.

# కర్ణాటకలో పేలుడు..

### స్కూల్ విద్యార్థులతో సహా ఆరుగురికి గాయాలు



**బెంగళూరు- జనవరి 31 (మహాప్రభ)**
కర్ణాటకలో పేలుడు సంభవించింది. ఈ సంఘటనలో స్కూల్ విద్యార్థులతో సహా ఆరుగురు గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది. కర్ణాటకలోని బీదర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం మోల్కేరా గ్రామంలోని మోల్గి మారయ్య ఆలయం సమీపంలో రోడ్డు పక్కన పేలుడు సంభవించింది. నడిచి వెళ్తున్న నలుగురు స్కూల్ పిల్లలతో సహా ఆరుగురు గాయపడ్డారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పెద్ద వ్యక్తులైన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది.కాగా, పేలుడు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఫోరెన్సిక్ బృందాలను రప్పించారు. ఈ పేలుడుకు కారణంపై దర్యాప్తు చేస్తున్నారు. మండే ఉత్పత్తులను నిర్వహించే వ్యక్తి పారవేసే వస్తువులతో కలిపి వాటిని ఉంచడంతో పేలుడు జరిగినట్లు తెలుస్తున్నది. మరోవైపు ఈ పేలుడులో ఏదైనా నేర కోణం ఉన్నదా? అన్నది పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటన ఆ గ్రామంలో భయాందోళన రేపింది. ఈ నేపథ్యంలో అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు.

# నేడు పంజాబ్‌లో ప్రధాని మోడీ పర్యటన


### రెండు పాఠశాలలకు బాంబు బెదిరింపులు



**పంజాబ్ :- జనవరి 31 (మహాప్రభ)**
ఫిబ్రవరి 1 ప్రధాని మోడీ పంజాబ్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జలంధర్‌లోని డేరా సచ్‌ఖండ్ బల్లాన్, రెండు పాఠశాలలకు శనివారం బాంబు బెదిరింపులు వచ్చాయి. పాఠశాలలకు ఇమెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. డేరా బాలన్‌కు మాత్రం ప్రత్యక్ష బెదిరింపు వచ్చింది. సమాచారం అందిన వెంటనే పోలీసు అధికారులు బాంబు స్క్వాడ్లను పిలిపించి పాఠశాలల ఆవరణలో తనిఖీలు నిర్వహించారు. అయితే పేలుడు పదార్థాలు లభ్యం కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. గురు రవిదాస్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి ఆదివారం డేరా బాలన్‌ను సందర్శించనున్నారు. బెదిరింపులు వచ్చిన ఆ ఇమెయిల్‌ను పోలీసులు ట్రేస్ చేస్తున్నారు. దీనిపై దర్యాప్తు ప్రారంభించారు.

# రూ.4 లక్షల లంచం.. కేకలేసినా వదల్లేదు!

### కర్ణాటకలో ఇన్‌స్పెక్టర్ అరెస్ట్ వైరల్



**బెంగళూరు: - జనవరి 31 (మహాప్రభ)**
కర్ణాటక పోలీస్ ఇన్‌స్పెక్టర్ గోవింద రాజు రూ.4 లక్షలు లంచం తీసుకుంటూ లోకాయుక్త అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఆయనను అధికారులు అరెస్ట్ చేస్తుండగా, ఆయన పెద్ద పెట్టున కేకలు పెడుతూ, అరెస్ట్‌ను నిరోధించేందుకు ప్రయత్నించారుదీనికి సంబంధించిన వీడియో శుక్రవారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఆయనపై ఎండీ అక్బర్ ఫిర్యాదు మేరకు వల వేసి పట్టుకున్నట్లు లోకాయుక్త పోలీసులు తెలిపారు. ఒక కేసులో సాయపడటం కోసం అక్బర్‌ను గోవింద రాజు రూ.5 లక్షలు లంచం అడిగారని, తొలుత రూ.1 లక్ష లంచం తీసుకున్నారని, రూ.4 లక్షలు తీసుకుంటుండగా పట్టుకున్నామని లోకాయుక్త అధికారులు వెల్లడించారు.

# అమెరికాతో న్యాయమైన చర్చలకు సిద్ధమే!

### బెదిరింపులతో కుదరదన్న ఇరాన్

**వాషింగ్టన్, టెహరాన్, - జనవరి 31 (మహాప్రభ)**
అమెరికాతో న్యాయమైన చర్చలకు సిద్ధమేనని ఇరాన్ ప్రకటించింది. సైనిక బెదిరింపుల వాతావరణంలో మాత్రం ఎలాంటి చర్చలకూ అంగీకరించేది లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగ్చి స్పష్టం చేశారు. ఇరాన్ క్షిపణి కార్యక్రమంపై ఎట్టి పరిస్థితు ల్లోనూ చర్చకు అవకాశం లేదని, అది తమ దేశ భద్రతకు సంబంధించిన వ్యవహారమని తేల్చి చెప్పారు. టర్కీ పర్యటనలో ఉన్న అరగ్చి, టర్కీ విదేశాంగ మంత్రి హాకాన్ ఫిదాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు.




**కుదరకపోతే సైనిక చర్య : ట్రంప్**
అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇరాన్‌పై ఒత్తిడి పెంచుతున్నారు. "భారీ నౌకాదళాన్ని" ఇరాన్ వైపు పంపుతున్నామని ప్రకటించిన ట్రంప్ అవసరమైతే సైనిక చర్య కూడా చేపడతామని హెచ్చరించారు.

**రంగంలోకి ప్రపంచ దేశాలు**
అమెరికా దాడి చేసే అవకాశాలుండడంతో ఇరాన్ పొరుగున ఉన్న దేశాలు దౌత్య యత్నాలు ప్రారంభించాయి. టర్కీ అధ్యక్షుడు రెసెప్ తైయిప్ ఎర్డోగాన్ ఇరు దేశాల మధ్య సంధానకర్తగా వ్యవహరించేందుకు సిద్ధమన్నారు. పాకిస్తాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్‌తో కూడా అగర్చి టెలిఫోన్‌లో మాట్లాడారు. దౌత్య యత్నాల్లో ఈజిప్ట్, సౌదీ అరేబియా, గల్ఫ్ దేశాలు భాగస్వాములయ్యాయి. సైనిక చర్యలకు తమ గగనతలాన్ని, భూభాగాన్ని ఉపయోగించుకునేందుకు అనుమతించబోమని సౌదీ అరేబియా, యుఎఇ స్పష్టం చేశాయి. భారత జాతీయ భద్రతా సహాయ సలహాదారు పవర్ కపూర్ టెహ్రాన్ వెళ్లి అక్కడి నేతలతో చర్చించారు.

# కాంగోలో కోల్టన్ గనిలో కొండచరియలు విరిగిపడి 200 మందికి పైగా మృతి

**కాంగో - జనవరి 31 (మహాప్రభ)**
తూర్పు డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (డిఆర్‌సి)లోని రుబయాలో కోల్టన్ గనిలో కొండచరియలు విరిగిపడి 200 మందికి పైగా మృతి చెందారు. ఈ విషయాన్ని విపత్తుశాఖ వెల్లడించింది. అయితే ప్రమాదం జరగడానికి గల కారణాలను విపత్తు శాఖ స్పష్టం చేయలేదు. ఈ ఘటన ఉత్తర కివు ప్రావిన్స్‌లోని రుబయా ప్రాంతంలో జరిగినట్లు స్థానిక, అంతర్జాతీయ మీడియా తెలిపింది. శుక్రవారం నాటికి ఉత్తర కివు ప్రాంత అధికారులు మృతుల సంఖ్యను 200గా ధృవీకరించినట్లు ప్రాంతీయ ప్రెస్ సర్వీస్



ప్రకటించింది. మృతులలో మైనర్లు, చిన్నారులు, వ్యాపారులు ఉన్నట్లు గవర్నర్ ప్రతినిధి లుబుంబా కాంబెరే ముయిసా రాయిటర్స్ మీడియాకు వెల్లడించారు. ఈ ప్రమాదంలో రక్షించిన వారిలో కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయని ఆయన అన్నారు.కాగా, ప్రపంచ కోల్టాన్ ఉత్పత్తిలో రుబయా గనులు దాదాపు 15 శాతం వాటా కలిగి ఉన్నాయి. ఈ ఖనిజాన్ని టాంటలమ్‌ను పొందెందుకు ప్రాసెస్ చేస్తారు. దీనిని మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ఏరోస్పేస్ భాగాలు, గ్యాస్ టర్బైన్‌ల తయారీలో ఉపయోగిస్తారు.

# 11వ వార్డు బిజెపి అభ్యర్థి వారే నవిత బిజెపి నాయకులతో కలిసి ఇంటింటా ముమ్మర ప్రచారం.

**మెదక్ జిల్లా–జనవరి 31 (మహాప్రభ)**
మెదక్ పట్టణంలోని 11వ వార్డు అభ్యర్థి వారే నవిత బిజెపి నాయకులతో కలిసి ఇంటింటా ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ అభివృద్ధి కార్యక్రమాన్ని అమృత్ సిటీ లో భాగంగా భారతీయ జనతా పార్టీ కేంద్రం నుండి అత్యధిక నిధులు ఇచ్చి అమృత్ సిటీలను తయారు చేయడానికి నరేంద్ర మోడీ నాయకత్వంలో కంకణం కట్టుకొని భారత ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తున్న భారతీయ జనతా పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని మెదక్ మున్సిపల్ పట్టణ 11వ వార్డు బిజెపి అభ్యర్థిని వారే నవిత తెలిపారు. 11వ వార్డులో వెంకట రావు నగర్ కాలనీలో అనేక భవంతులు ఉన్నాయని వాటిపైన




అత్యధికంగా టాక్సులు వసూలు చేయడం సరికాదని ఆమె తెలిపారు. అదే విధంగా అధిక టాక్సీలు చెల్లిస్తున్న వార్డులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో మాజీ కౌన్సిలర్ విఫలం అయ్యారని అన్నారు.. బిజెపి తరపున మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆధ్వర్యంలో అన్ని వార్డులను అమృత్ సిటీ జాబితాలో కలుపుతూ త్రాగునీరు మురికి కాలువల క్రమబద్ధీకరణ మౌలిక వసతులు పారిశుద్ధ్యము పై ప్రణాళికలు ప్లాస్టిక్ కవర్ నిషేధం. పార్క్, పచ్చదనం వార్డులో అనుసరిస్తామని మెదక్ పట్టణాన్ని నందనవనంగా చేయడం బిజెపి లక్ష్యం అని నవిత తెలిపారు. మెదక్ పట్టణంలో స్మశాన వాటికల పరిస్థితిని ప్రజలు గమనించాలని సూచించారు. బీజేపీ బలపరిచిన అభ్యర్థినీ గెలిపించండి అని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వడ్ల జనార్దన్, కృష్ణారెడ్డి, వారే శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద గుండా వెల్లి జెడ్పిహెచ్ఎస్ ఎగ్జామ్ ప్యార్స్ పంపిణీ చేసిన ప్రతిభా జూనియర్ కాలేజ్ యాజమాన్యం



**దుబ్బాక – జనవరి 31 (మహాప్రభ)**
సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో 38 మంది ఎస్ఎస్సి విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ పంపిణీ చేసిన ప్రతిభ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రభాకర్ చారి... సిద్దిపేటలోనే మొట్టమొదటి జూనియర్ కళాశాలగా పేరుందిందని, ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీర్చిదిద్దిన ఘనత ప్రతిభా కాలేజ్ కె దక్కుతుందని, పేద విద్యార్థిని విద్యార్థులకు మా కాలేజ్ పక్షన ఎంతో కొంత సహాయం చేయాలని ఉద్దేశంతో విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా రాబోయే రోజుల్లో ఎస్ఎస్సి లో మంచి ఫలితాలు సాధించే విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా జూనియర్ కళాశాల తోడ్పాటుగా ఉంటుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ నరసవ్వ, ఉపాధ్యాయులు శంకర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీ రేణుక మాత ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.


# మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజావాణి తాత్కాలికంగా వాయిదా.

**మెదక్ జిల్లా -31జనవరి (మహాప్రభ,).**
మెదక్ మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు కలెక్టరేట్ కార్యాలయం తో పాటు మున్సిపల్ ఎన్నికలు జరుగు మున్సిపాలిటీ ఏరియాలలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి తాత్కాలిక వాయిదా వేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, ఎన్నికలు పూర్తయ్యే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ కార్యాలయంతో పాటు, ఎన్నికలు జరుగు మున్సిపాలిటీ ఏరియాలలో తాత్కాలికంగా వాయిదా చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



తెలిపారు. జిల్లా యంత్రాంగం మొత్తం పురపాలక ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ప్రతి సోమవారం కలెక్టరేట్ కార్యాలయంతో పాటు ఎన్నికల జరుగు మున్సిపాలిటీ ఏరియాలలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ కార్యాలయంతో పాటు, మున్సిపాలిటీ ఏరియాలలో కూడా యథావిధిగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతానికి మండలాలలో ప్రజావాణి యథావిధిగా కొనసాగుతుందని ప్రజల వినియోగించుకోవాలని వెల్లడించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి యంత్రాంగానికి సహకరించాలని ఆయన సూచించారు.

# అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి



**జనవరి 31 (తడ) మహా ప్రభ.**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసిపి నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు సరికాదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి కామిరెడ్డి మురళి రెడ్డి డిమాండ్ చేశారు.
మురళి రెడ్డి మాట్లాడుతూ 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి ప్రపంచ దేశాల్లో తెలుగువారికి గుర్తింపు తీసుకు వచ్చిన వ్యక్తి దేశ రాజకీయాలను శాసించగల వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశంలో ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్న వ్యక్తిని వైసీపీ నేత అంబటి రాంబాబు దూషించడం అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదని తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని కామిరెడ్డి మురళి రెడ్డి డిమాండ్ చేశారు.

# రామభక్తిని మరో పేరే రామకోటి రామరాజు

- -తెలంగాణ రాష్ట్రం నుండి గోటి తలంబ్రాలు అందించిన ఘనత
- -గతసారి పాదరక్షలు (చెప్పులు ) లేకుండా తెలంగాణ తిరిగి
- -భద్రాచల కళ్యాణానికి 250 కిలోల గోటి తలంబ్రాలు అందించిన ఘనత
- -ఈసారి కళ్యాణానికి 300 కిలోల అందించాలనే లక్ష్యానికి శ్రీకారం
- -గోటి తలంబ్రాల కోసం వేయి కనులతో వేచి చూస్తున్న భక్తులు



**దుబ్బాక – జనవరి 31(మహా ప్రభ )**
భగవంతుని సేవకు మించిన భాగ్యశీ ఈ ప్రపంచంలో మరొకటి లేదు అనే భక్తుల ప్రగాఢ నమ్మకం భగవంతుని నమ్ముకున్న వాళ్లు భక్తితో ఎన్నో అర్పించుకుంటారు. అదే కోవకు చెందిన అపార రామ భక్తుడు తన జీవితాన్నే రామునికి అంకితం ఇచ్చి రామనామమే ప్రాణంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి లక్షల మంది భక్తులను రామనామాన్ని లికింపజేపిస్తూ వారికి ముక్తి మార్గాన్ని చూపిస్తున్నారు. చదువు రాని వారితో సైతం కోట్లాది రామ నామాలను లెక్కింప చేస్తున్నారు. శ్రీరామనానికి మరో భద్రాచల దేవస్థానంలో కన్నుల పండుగగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణానికి గోటి తలంబ్రాలు మాత్రమే వాడతారు. ఈ తలంబ్రాలను భక్తితో అందించాలని కంకణశీ కట్టుకున్న అపార రామ భక్తుడు, పాదరక్ష (చెప్పులు) లేకుండా రామభక్తితో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత సంవత్సరం పర్యటించి లక్షల మంది భక్తులచే గోటి తలంబ్రాలు ఒలిపించి భద్రాచల కళ్యాణానికి 250 కిలోలు అందించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీ రామకోటి భక్త సమాజశీ సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరప్ప జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు, నాటినుండి నేటి వరకు భక్తుల వద్దకు చెప్పులు లేకుండా పాదాలతోనే పర్యటిస్తున్నారు. మరో 3 రోజుల్లో భద్రాచలం నుండి 3 క్వింటాళ్ల గోటి తలంబ్రాలు అందుకోబోతున్నారు. మరోసారి తెలంగాణ వ్యాప్తంగా పాదాలతోనే ప్రతి భక్తుని వద్దకు వెళ్లి గూటి తలంబ్రాలు కొలిపించే అద్భుత కార్యక్రమానికి మరోసారి శ్రీకారం చుట్టబోతున్నామని తెలిపారు. గ్రామ గ్రామాన రామనామం మారు మృగబోతున్నారు. కోటి యాషాలతో మా గ్రామానికి గోటి తలంబ్రాలు ఎప్పుడు వస్తాయో అని వేల భక్తులు వేయికళ్లతో వేచి చూస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా గెలిపించండి

**-వార్డ్ ను అభివృద్ధి పథంలో తీసుకెళ్తా.**
**-2 వ వార్డ్ అభ్యర్థి ఎరుకల ఎల్లం.**



**మెదక్ జిల్లా–31జనవరి (మహాప్రభ)**
మెదక్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 2వార్డ్ ఆవుసులపల్లి లో నాకు అవకాశం ఇచ్చినందుకు టిఆర్ఎస్ అభ్యర్థులకు కృతజ్ఞతలు అభ్యర్థి ఎల్లం తెలిపారు.. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ 2వ వార్డులో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ లు, త్రాగునీటి సమస్య, వితంతువులకు, వృద్ధులకు, పెన్షన్ లు ఇందిరమ్మ, ఇండ్ల నిర్మాణం తోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వార్డులో ఉన్న ప్రజలందరికీ అందజేస్తానని ఆయన తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను మా వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. వార్డ్ ను మెదక్ మున్సిపల్ లో అభివృద్ధిలో నెంబర్ వన్ ఆదర్శ వార్డు గా అభివృద్ధి చేపిస్తానని ఆయన తెలిపారు.

# ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన

**కల్వకుర్తి, -జనవరి 31 (మహాప్రభ)**
కల్వకుర్తి పట్టణ కేంద్రంలో పురపాలక సంఘం ఎన్నికల ఏర్పాట్లను ఎన్నికల పర్యవేక్షణ అధికారి రాజ్యలక్ష్మి పరిశీలించారు. నామినేషన్ సెంటర్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్‌లను పరిశీలించి, ఎన్నికల నిర్వహణలో పాల్గొనే సిబ్బంది కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మహమూద్ షేక్, ఆర్డిఓ జనార్దన్ రెడ్డి, ఎంపీడీవో వెంకట్ రాములు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



**కరీంనగర్, -జనవరి 31 (మహాప్రభ)**
కరీంనగర్ 42వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ ఖలీద్ ఆలీ, తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సమక్షంలో వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఖలీద్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గంగుల కమలాకర్ నాయకత్వంలో నగరం అభివృద్ధి సాధించిందని, కానీ గత రెండేళ్లలో కాంగ్రెస్, బీజేపీ పాలనలో కరీంనగర్ వెనుకబడి పోయిందని అన్నారు. కరీంనగర్ అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ ద్వారానే సాధ్యమని, కమలాకర్ నాయకత్వంలో పనిచేయాలనే ఉద్దేశంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే నివాసంలో జరిగింది. ఇందులో మాజీ కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్ రావు, నాయకులు నందెల్లి మహిపాల్, మైనార్టీ నగర శాఖ అధ్యక్షుడు మీర్ షౌకత్ అలీ, అర్బన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్, మైనార్టీ పట్టణ యువత అధ్యక్షుడు నవాజ్ హుస్సేన్, సుధాకర్ రావు, ఎండి గౌసుద్దీన్, సిద్ధిక్, సోయబ్, కబీర్ ఖాన్, ఇర్ఫాన్, సైఫ్, ఫరూక్, అయూబ్, అంజద్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండానే రెపరెపలాడుతుంది

- వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్ ,-జనవరి 31 (మహాప్రభ)**
కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి నగరపాలక సంస్థపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ భూస్థాపితం కావడం తప్పదని విమర్శించారు. ప్రజలు ఆ పార్టీలను నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు. శనివారం ఆయన సమక్షంలో 34వ డివిజన్‌కు చెందిన పూర్ణచందర్, 47వ డివిజన్ నుంచి బండి సురేందర్ గౌడ్, 49వ డివిజన్ నుంచి పద్మశ్రీ కాంగ్రెస్‌లో చేరారు. అలాగే బీఆర్ఎస్ నుంచి జేల్లోజు జ్యోతి, శ్రీనివాస్ కూడా కాంగ్రెస్‌లో చేరారు. వారందరికీ రాజేందర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేషన్ ఎన్నికల్లో కుమ్మక్కు అయ్యాయని, ప్రజలు వారిని తిరస్కరించబోతున్నారని అన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారికి తగిన ప్రాధాన్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను విస్మరించిన బీఆర్ఎస్, బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, అభ్యర్థులంతా మెజార్టీతో విజయం సాధించబోతున్నారని రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## ఏరియా హాస్పిటల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట, -జనవరి 31 (మహాప్రభ)**
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట ఏరియా హాస్పిటల్‌ను ఎమ్మెల్యే వంశీకృష్ణ శనివారం సందర్శించారు. హాస్పిటల్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన వాషింగ్ మెషిన్‌ను ప్రారంభించిన ఆయన, చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై డాక్టర్లతో మాట్లాడి, మరింత మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. త్వరలోనే హాస్పిటల్‌లో ఐసియు మరియు డయాలసిస్ సెంటర్ బెడ్స్ పెంచనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ప్రభు, డా. ప్రదీప్ రాజ్, ఇతర వైద్యులు, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 1 నుండి 28 వరకు పోలీస్ యాక్ట్.

**మెదక్ జిల్లా-31జనవరి (మహాప్రభ)**
మెదక్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఫిబ్రవరి 01 నుండి 28 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ -- 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు. ఈ సమయంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం



నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే ప్రజల/ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ఆమనగల్లు స్వరూపాన్ని మారుస్తాం..



**ఆమనగల్-జనవరి 31 (మహాప్రభ)**
మున్సిపల్ ఎన్నికల్లో ఆమనగల్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తే ఆమనగల్లు స్వరూపాన్ని మారుస్తామని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆమనగల్ సమీపంలోని డీఎంకే కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న మున్సిపల్ బిఆర్ఎస్, బిజెపిలకు ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదిస్తే నాలుగు మండలాలకు ప్రధాన కూడలి అయిన ఆమనగల్లు మండల కేంద్రంలో ఎస్టిఓ ,ఆర్డిఓ, కార్యాలయాలు తీసుకొస్తానని జూనియర్ కళాశాల సమస్యను పరిష్కరిస్తున్నామని, బాధిత దళితులకు న్యాయం చేస్తామని, ప్రభుత్వం నుంచి నిధుల ద్వారా లేదా సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా న్యాయం చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రజలకు సేవకులుగా పనిచేసి, జవాబు దారితనంగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి ,గుర్రం కేశవులు, మానయ్య ,జగన్ కృష్ణా నాయక్ ,అవ్వారిశివలింగం, కాలే మల్లయ్య ఒగ్గు మహేష్, అలీమ్, అబ్దుల్ రహీం ,అబ్దుల్ ఖాదర్ ,కరీం, తదితరులు పాల్గొన్నారు.

## మిరుదొడ్డిలో ఘనంగా అవగాహన సదస్సు

దివ్యాంగుల శ్రేయస్సు సామాజిక బాధ్యత



**దుబ్బాక -జనవరి 31 (మహా ప్రభ)**
సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలంలో ఏలుముల మహేశ్వరి మాట్లాడుతూ సామాజిక, రాజకీయ ఆర్థిక పెంపొందించాలని వారు సూచించారు. దివ్యాంగుల ను సమాజంలో ప్రత్యేకంగా అవసరాలను వారిపై అన్యాయాలను రూపుమాపి గారికి సమాన అవకాశాలు పెంచవలసిన బాధ్యత మనపై ఉందని ఆయన సూచించారు. దివ్యాంగుల పట్ల అందరూ సమానత్వంగా ఉండాలని సూచించారు. దివ్యాంగులకు ఇందిర క్రాంతి పథకం ఎల్లవేళలా అండగా ఉంటుందని వారున్నారు. దివ్యాంగు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు మేనేజర్ అర్జున్, ఎంపీడీవో గణేశ్ రెడ్డి, ఎంపీ ఓ పాహీం, శ్రీనిధి ఆర్ఎం సీసీలు మనమ్మ, జ్యోతి, ఈశ్వరమ్మ, వరలక్ష్మి,బాలరాజు,ప్రభాకర్, మండల సమైక్య కార్యదర్శి అరుణ, అకౌంటెంట్ శారద, భాగ్యలక్ష్మి దివ్యాంగుల మండల అధ్యక్షుడు నరస గౌడ్, రాజేశ్వర్, మైసయ్య, బాబు, కొండల్రెడ్డి నరేష్, మండలంలోని వివిధ గ్రామాల దివ్యాంగులు పాల్గొన్నారు.

# యూజీసి నూతన నిబంధనలు వెంటనే అమలు చేయాలి

-ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్

**తార్నాక,-జనవరి 31 (మహాప్రభ)**
యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసి) ఇటీవల తీసుకొచ్చిన వివక్ష వ్యతిరేక నూతన నిబంధనలను దేశవ్యాప్తంగా ఉన్న అన్ని విద్యాసంస్థలలో తక్షణమే అమలు చేయాలని ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎఐఓబిసి) డిమాండ్ చేసింది. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన మీడియా సమావేశంలో సంఘం నేతలు ఈ మేరకు కేంద్ర ప్రభుత్వాన్ని మరియు యూజీసిని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర జనరల్ సెక్రటరీ నూకల మధు యాదవ్ మాట్లాడుతూ, యూజీసి నూతన నిబంధనలపై సుప్రీంకోర్టు విధించిన స్టేను ఎత్తివేసేలా యూజీసి, కేంద్ర ప్రభుత్వం సమర్థవంతమైన వాదనలు వినిపించాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యాసంస్థలలో బీసీ,



ఎస్సీ, ఎస్టీ విద్యార్థులపై జరుగుతున్న కుల వివక్షను అడ్డుకునేందుకు తీసుకొచ్చిన నిబంధనలను అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. స్టేను వెంటనే ఎత్తివేసి, అత్యున్నత న్యాయస్థాన గౌరవాన్ని కాపాడాలని కోరారు.
ఎఐఓబిసి దశాబ్ద కాలంగా ఉన్నత విద్యాసంస్థలలో ఓబిసి విద్యార్థులకు రక్షణ కల్పించాలని అనేకసార్లు డిమాండ్ చేస్తూ వస్తోందని, ఇటీవల యూజీసి తీసుకొచ్చిన నిబంధనల్లో ఓబిసిలను చేర్చడం సానుకూల పరిణామమని నూకల మధు యాదవ్ తెలిపారు. ఓయూ ప్రెసిడెంట్ అరవింద్ మాట్లాడుతూ, కుల వివక్ష కారణంగా అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నప్పటికీ, అగ్రవర్ణాల ఆధిపత్య ధోరణిని కొనసాగించేందుకే కొందరు కోర్టుల ద్వారా యూజీసి రెగ్యులేషన్లను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. యూజీసి నిబంధనలను వెంటనే అమలు చేసి, అన్ని విద్యాసంస్థలలో ఈక్విటీ కమిటీలను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ కొమ్మనబోయిన సైదులు, ఎఐఓబిసి స్పోక్‌పర్సన్ చిందం మధు, ఓయూ వైస్ ప్రెసిడెంట్ సారిక ముదిరాజ్, జనరల్ సెక్రటరీ సూర్య, సెక్రటరీ నాగరాజు, జాయింట్ సెక్రటరీ ఉదయ్‌తో పాటు విద్యార్థి నాయకులు శ్రీధర్, రామకృష్ణ, సృజన్, వీరు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్టు చేయాలని కాంగ్రెస్ మైనార్టీ నాయకుల డిమాండ్


**అచ్చంపేట, -జనవరి 31 (మహాప్రభ)**
నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ధర్నా సందర్భంగా ముస్లిం మైనార్టీలపై చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా అభ్యంతరకరమని వారు పేర్కొన్నారు. పదేపదే బూతు మాటలు ఉపయోగించడం విడ్డూరమని, వెంటనే ఆయనను అరెస్టు చేయాలని



డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి ముస్లిం మైనార్టీలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉన్నతాధికారులకు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మహబూబ్ అలీ, ఐఎన్టీయూసీ టౌన్ అధ్యక్షుడు గౌస్ పాషా, మండల ఉపాధ్యక్షుడు మౌలానా, తాలూకా సహాయ కార్యదర్శి ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య, వెంకీ సినిమా థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్..!

కోలీవుడ్ యాక్టర్ సూర్య వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరితో చేస్తున్న సూర్య 46. ఈ చిత్రంలో ప్రేమలు ఫేం మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తుండగా.. సీనియర్ యాక్టర్లు రాధికా శరత్ కుమార్, రవీనా టాండన్లు కీలక పాత్ర పోషిస్తోంది. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది.ఇంకా టైటిల్ ఫిక్స్ కానీ ఈ మూవీ ఏప్రిల్‌లో థియేటర్లలోకి వస్తుందంటూ ఇప్పటికే న్యూస్ నెట్టింట రౌండప్ చేస్తుండగా.. ఈ మూవీని జులై 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నారంటూ తాజాగా మరో అప్‌డేట్ తెరపైకి వచ్చింది. దీనిపై సూర్య టీం నుంచి అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని ఇన్‌సైడ్ టాక్. తాజా కథనాల ప్రకారం గజినీలో సంజయ్ రామస్వామి పాత్ర లైన్‌లో ఈ చిత్రంలో సూర్య రోల్ ఉండబోతుందని తెలుస్తోంది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రం 45 ఏండ్ల వ్యక్తికి 20 ఏండ్ల యువతికి మధ్య రిలేషన్ షిప్ నేపథ్యంలో ఉండబోతుందట.. ఏజ్ గ్యాప్ ఎక్కువగా ఉన్న వీరిద్దరి మధ్య ప్రేమ చిగురిస్తుందా..? ఇద్దరి మధ్య ట్రాక్ ఎలా ఉండబోతుందనే నేపథ్యంలో సినిమా సాగనున్నట్టు సూర్య 46 చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశి, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో సూర్య టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సూర్య మరోవైపు సుధాకొంగర డైరెక్షన్‌ల సూర్య 47లో నటిస్తున్నాడని తెలిసిందే.






# సక్సెస్ కోసం వెయిట్ చేస్తున్న కృతి శెట్టి


నటి కృతి శెట్టి తన కెరీర్ ఆరంభంలో వరుస సినిమాలతో మంచి ఫామ్‌లో కనిపించారు. ఉప్పెన సినిమాతో అరంగేట్రం చేసి బ్లాక్‌బస్టర్‌ను అందుకున్నారు. అదే ఉత్సాహంతో టాలీవుడ్‌లో బిజీ నటిగా మారారు. అయితే, ఆ జోష్ ఎక్కువ కాలం నిలవలేదు. వరుస ఫెయిల్యూర్‌లు కృతి కెరీర్‌ను కష్టాల్లోకి నెట్టేశాయి. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గిపోయాయి. ఇతర భాషలపై దృష్టి సారించినా, అక్కడ కూడా ఆమెకు పెద్దగా అదృష్టం కలిసిరాలేదు. మలయాళ చిత్రం ARM మినహా, కృతికి ఇటీవల కాలంలో మరో హిట్ లభించలేదు. కార్తీతో నటించిన వా వాతియార్ చిత్రంపై భారీ ఆశలు పెట్టుకున్నా, అది డిజాస్టర్‌గా నిలిచింది.

# బ్యాడ్ లక్‌ను వెంటేసుకు తిరుగుతున్న హెబ్బా పటేల్...

## సక్సెస్ చూసి చాలా కాలం అయ్యింది పాపం

బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నా బ్యాడ్ లక్ వెనకేసుకు తిరుగుతున్న ముద్దుగుమ్మ ఈ అమ్మడు. హీరోయిన్ గా వరుసగా సినిమాలు చేసి మెప్పించింది ఈ భామ. చాలా మంది ముద్దుగుమ్మలు తక్కువ సినిమాలతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. మంచి సినిమా పడితే స్టార్స్ గా మారిపోవాలని హీరోయిన్స్ ప్రయత్నిస్తున్నారు.దాంతో మంచి ఛాన్స్ దొరికితే తమ టాలెంట్ మొత్తం చూపించడానికి, అలాగే ఎలాంటి సాహసమైన చేయడానికి హీరోయిన్స్ రెడీ అవుతున్నారు. అయితే కొంతమంది ముద్దుగుమ్మలు కొన్ని సినిమాలతోనే పరిమితం అవుతున్నారు. వరుసగా సినిమాలు చేసి ఆ తర్వాత అవకాశాలు లేక సోషల్ మీడియాతోనే గడిపేస్తున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు.వారిలో ఈ అమ్మడు ఒకరు. ఈ చిన్నది చేసింది 12 సినిమాలు కానీ హిట్స్ మాత్రంనాలుగు మాత్రమే.. అవకాశాలు లేక తన గ్లామర్ తో దర్శక నిర్మాతలను ఆకర్షిస్తున్న ఈ అమ్మడు ఎవరో కాదు.. తెలుగులో చేసిన మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. తన అందం, అభినయంతో కట్టిపడేసింది. కానీ ఆతర్వాత అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది.వరుసగా సినిమాలు చేసినప్పటికీ అంతగా హిట్స్ అందుకోలేదు. అందాల భామ హెబ్బా పటేల్.. అలా ఎలా సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయం అయ్యింది హెబ్బా.. ఆ తర్వాత కుమారి 21 ఎఫ్ సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ హీరోయిన్ గా మారిపోయింది అందాల భామ హెబ్బా పటేల్.సుకుమార్ రైటింగ్స్ పై తెరకెక్కిన ఈ సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ సినిమా సూపర్ హిట్ అయ్యింది. తర్వాత వరుసగా సినిమాలు చేసిన అదృష్టం కలిసి రాలేదు. స్పెషల్ సాంగ్స్ చేసిన అంతగా గుర్తింపు రాలేదు. ఇటీవలే ఓదెల 2సినిమాలో మెరిసింది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే హెబ్బా పటేల్ తన అందంతో కుర్రకారును కట్టిపడేస్తుంది. క్రేజీ ఫోటోలు షేర్ చేస్తూ రచ్చ చేస్తుంది ఈ అమ్మడు.






# పల్లెటూరి అమ్మాయిగా ఫిరయా అబ్దుల్లా

## భగవంతుడి మూవీలో డిఫరెంట్ రోల్

'జాతిరత్నాలు'తో ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఫరియా అబ్దుల్లా పేరు చెబితే ఇప్పటికీ చాలామందికి చిట్టి పాత్రే గుర్తొస్తుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్ తర్వాత ఆమె కెరీర్ గ్రాఫ్ ఊహించినంత వేగంగా ముందుకెళ్లకపోయినా, ఫరియా మాత్రం తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తూనే ఉంది. మధ్యలో కొన్ని సినిమాలు చేసినా అవి పెద్దగా వర్కౌట్ కాలేదు. అయితే వెండితెరపై బ్రేక్ లేకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం ఆమె యాక్టివిటీ ఎప్పుడూ తగ్గలేదు. గ్లామరస్ ఫోటోలు, వీడియోలతో ఫ్యాన్స్‌కు దగ్గరగానే ఉంటూ తన పాపులారిటీని కంటిన్యూ చేస్తోంది. ఇప్పటికే తిరువీర్ హీరోగా నటిస్తున్న 'భగవంతుడు' సినిమా టీజర్ విడుదల కావడంతో ఫరియా మళ్లీ చర్చలోకి వచ్చింది. ఈ టీజర్‌లో ఆమె లుక్, పాత్ర డిజైన్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ఒకవైపు సంప్రదాయ పల్లెటూరి అమ్మాయిలా లంగా ఓణీలో కనిపిస్తూనే, మరోవైపు కథ డిమాండ్ మేరకు బోల్డ్ షేడ్స్ ఉన్న సీన్స్‌లోనూ ఆమె కనిపించడం హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రొమాంటిక్ సీన్స్, లిప్‌లాక్ షాట్, చివర్లో రౌడీలకు ఎదురెళ్లే ధీటైన ఎక్స్‌ప్రెషన్స్ చూస్తే, ఫరియాను ఇప్పటివరకు చూసిన ఇమేజ్‌కు పూర్తిగా భిన్నంగా చూపించారని చెప్పొచ్చు.కంటెంట్ బలంగా ఉంటే గ్లామర్ రోల్స్ చేయడంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఫరియా ఇప్పటికే పలుమార్లు చెప్పింది. అదే మాటకు తగ్గట్టుగానే రూరల్ డ్రామాలో ఆమె పాత్రను డిజైన్ చేసినట్లు టీజర్ ద్వారా అర్థమవుతోంది. గ్లామర్‌ను మాత్రమే కాకుండా, ఎమోషన్, ఆగ్రహం, అమాయకత్వం అన్నీ కలిపిన పాత్రగా ఇది కనిపిస్తోంది. ఈ సినిమాలో ఆమెకు నటన పరంగా కూడా మంచి స్కోప్ ఉన్నట్టు టీజర్ స్పష్టంగా చెబుతోంది. ఒకవైపు ప్లలెటూరి అమ్మాయి అమాయకత్వం, మరోవైపు ధైర్యంగా నిలబడే మహిళగా ఆమె చూపించబోయే షేడ్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి.జిజి విహారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాతో ఫరియా మళ్లీ ఫామ్‌లోకి వస్తుందా లేదా అన్నది చూడాలి.

# అమ్మానాన్నల విడాకులు పాఠం నేర్పాయి

## నటి శృతిహాసన్ భావోద్వేగం



కమల్ హాసన్ వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శృతి హాసన్, ప్రస్తుతం స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అయితే, వెండితెరపై ఆమె గ్లామర్ వెనుక ఎంతో కష్టం.. భావోద్వేగమైన గతం ఉందని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో బయటపెట్టారు. తన తల్లిదండ్రులు కమల్ హాసన్, సారిక విడిపోవడం తన జీవితాన్ని ఎలా మార్చేసిందో శృతి వివరించారు. తల్లిదండ్రుల విడాకుల తర్వాత తన జీవితం ఒక్కసారిగా తలకిందులైందని శృతి చెప్పారు. 'చెన్నైలో మెర్సిడెస్ బెంజ్ కార్లలో తిరిగిన నేను, అమ్మతో కలిసి ముంబై వచ్చాక లోకల్ ట్రైన్లలో ప్రయాణించాల్సి వచ్చింది. లగ్జరీ జీవితాన్ని, అలాగే కష్టాలను కూడా చూశాను' అని ఆమె తెలిపారు. అయితే, ఈ విడాకులు తనకు ఒక గొప్ప జీవిత పాఠాన్ని నేర్పాయని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఒక స్త్రీ ఆర్థికంగా, మానసికంగా స్వతంత్రంగా ఉండటం ఎంత ముఖ్యమో తనకు అప్పడే అర్థమైందని చెప్పుకొచ్చింది.. 'ఇద్దరు వ్యక్తులు కలిసి సంతోషంగా ఉండలేనప్పుడు, బలవంతంగా ఒకే ఇంట్లో ఉండి నరకం అనుభవించడం కంటే.. విడిపోయి విడిగా సంతోషంగా ఉండటమే మంచిది. అందుకే వారు విడిపోయినందుకు నేను ఒక రకంగా సంతోషించాను' అని శృతి హాసన్ కుండబద్దలు కొట్టారు. మొదట్లో 'ఐరన్ లెగ్' అని విమర్శలు ఎదుర్కొన్నా, తన కష్టంతో నేడు దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణుల్లో ఒకరిగా నిలవడం విశేషం. ప్రజంట్ ఈ మాటలు వైరల్ అవుతున్నాయి.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com